
తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 81
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
బుధవారం, 04-10-2023

విలేకర్లు కావలెను
జయభేరి దినపత్రిక,
జయభేరి ఛానల్ లో
నిఖార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా ?
మీ కలాలకు పదును పెట్టండి....
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

## ముగ్గురికి ఫిజిక్స్ లో నోబెల్




**హైదరాబాద్, అక్టోబరు 3**

2023 సంవత్సరానికి గాను నోబెల్ బహుమతులను ప్రకటించారు. ఫిజిక్స్ విభాగంలో ముగ్గురికి నోబెల్ ప్రైజ్ ఇవ్వనున్నారు. రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ 2023 భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని పియరీ అగోస్టినీ, ఫెరెన్క్ క్రౌజ్, అన్నే ఎల్'హుల్లియర్‌లకు అందించాలని నిర్ణయించింది. ఇంతకుముందు కాటలిన్ కారికో, డ్రూ వీస్‌మాన్ వైద్య రంగంలో 2023 నోబెల్ బహుమతిని అందుకున్నారు. స్ప్లిట్ సెకనులో పరమాణువులను పరిశీలించినందుకు ముగ్గురు శాస్త్రవేత్తలకు భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. యూఎస్‌లోని ఓహియో స్టేట్ యూనివర్శిటీకి చెందిన పియరీ అగోస్టినీ, జర్మనీలోని మ్యాక్స్ ప్లాంక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్వాంటమ్ ఆప్టిక్స్‌కు చెందిన ఫెరెన్క్ క్రౌజ్, మ్యూనిచ్‌లోని లుడ్విగ్ మాక్సిమిలియన్ యూనివర్శిటీ, స్వీడన్‌లోని లండ్ యూనివర్శిటీకి చెందిన అన్నే ఎల్' మిగతా 2 లో

## గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు శుభవార్త



### పదివేల మందికి గృహలక్ష్మి ఇండ్లు సాంక్షన్ చేశాడు ముఖ్యమంత్రి కేసీఆర్

**గజ్వేల్ :**

గజ్వేల్ నియోజకవర్గం లో నూతనంగా నిర్మించిన వంద పడకల మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో ఈ ఒక్కరోజు 530 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. 300 కోట్లతో నిర్మించుకున్న ఔటర్ రింగ్ రోడ్డుని ప్రారంభించుకున్నాం. 150 కోట్లతో గజ్వేల్ మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ప్రారంభించుకోవడం జరిగింది. ఆదేవిధంగా 36కోట్లతో వంద పడకల మాతా శిశు ఆసుపత్రిని ప్రారంభించుకోవడం జరిగింది. ఈ ఆస్పత్రి ద్వారా గర్భిణీలకు, చిన్న పిల్లలకు మెరుగైన వైద్యం అందించబడుతుంది. గజ్వేల్ ప్రాంతానికి గతంలో పిల్లని ఇవ్వాలంటే భయపడేవారు నీళ్లు మోపిస్తారేమో అని. ఈరోజు పొయ్యి కాడికి మంచినీళ్లు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి కెసిఆర్ కి దక్కుతుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి చూసి అధ్యయనం చేసే స్థాయికి గజ్వేల్ చేరింది. పనిచేసే కేసీఆర్ ను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటే కెసిఆర్ మన గౌరవం పెంచుతాడు మనల్ని కాపాడుకుంటారని అన్నారు.



2 లో

- కేసీఆర్ కుటుంబ సభ్యులంతా దోపిడీ చేస్తున్నారు
- ఎంతోమంది బలిదానాలతోనే తెలంగాణసాకారమైంది
- తెలంగాణ వచ్చాక ఒక కుటుంబమే బాగుపడింది
- ఎన్డీఏలో చేరతానని సీఎం కేసీఆర్ వెంటపడ్డారు
- తెలంగాణ పాలన పగ్గాలు మంత్రి కేటీఆర్‌కు ఇస్తానని కేసీఆర్ చెప్పారు
- ఇది రాజరికం కాదు.. ప్రజాస్వామ్యమని కేసీఆర్‌తో చెప్పా
- బీఆర్ఎస్తో పొత్తు పెట్టుకోబోమని కేసీఆర్‌కు తేల్చి చెప్పా
- నాటి నుంచి నా కళ్లలోకి చూడ్డానికి కూడా సీఎం కేసీఆర్ భయపడుతున్నాడు
- గతంలో కేసీఆర్ నాతో అప్యాయంగా ఉన్నాడు.. ఆర్భాటంగా స్వాగతం పలికాడు
- మా అవసరం తీరాక ఆయన ప్రవర్తన మారిపోయింది
- బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌తో సంబంధం ఉంది
- పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే దేశ ప్రగతి
- దేశ ప్రగతిని ఎవరూ ఆపలేరు. ఇదే నా లక్ష్యం
- తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- తెలంగాణలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం
- తెలంగాణలో ఆస్పత్రులు, రైల్వేలైన్లు నిర్మిస్తున్నాం.
- ఎన్టిపిసి తో రాష్ట్రంలో అందుబాటులోకి రానున్న 4 వేల మెగావాట్ల విద్యుత్
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

# దోచుకున్నదంతా కక్కిస్తా

### అవసరం తీరాక కేసీఆర్ ప్రవర్తన మారింది..

*కేసీఆర్ గతంలో హైదరాబాద్ఎన్నికలపుడు నాతో అప్యాయంగా ఉన్నాడు. "ఇప్పుడేమైంది? మా అవసరం తీరాక ఆయన ప్రవర్తన మారిపోయింది. మా కార్యకర్తలను ఎన్ని రకాలుగా వేధించినా భయపడేది లేదు. తెలంగాణను ఓ కుటుంబం దోచుకుంటోంది. ఎంతోమంది బలిదానాలతోనే తెలంగాణసాకారమైంది. కేసీఆర్ పాలనలో అవినీతి పెరిగింది. కేసీఆర్, ఆయన కుమారుడు... ఆయన కుమార్తె, అల్లుడు మాత్రమే ధనికులయ్యారు. కేంద్రం ఇచ్చిన నిధులనూ బీఆర్ఎస్ దోచుకుంటోంది. కుటుంబ పాలనకు ప్రజలు మరో అవకాశం ఇవ్వొద్దు. కేసీఆర్ కుటుంబ సభ్యులంతా దోపిడీ చేస్తున్నారు. ఉద్యోగాల్లో అసలైన యువతకు అవకాశం రావడం లేదు. నమ్మకం ఉంచి టి.బీజేపీకి అవకాశం ఇవ్వండి. బీఆర్ఎస్ దోచుకున్నదంతా కక్కిస్తా" అని మోదీ పేర్కొన్నారు.*



## రాజమండ్రిలో పోసానిపై కేసు నమోదు

**రాజమండ్రి, అక్టోబరు 3**

రాజమండ్రి పోలీస్ స్టేషన్‌లో సినీ నటుడు పోసాని కృష్ణమురళీపై కేసు నమోదు అయింది. పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ జనసేన పార్టీ నేతలు గతంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోసానిపై కేసు నమోదు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. పోసాని పై... IPC 354, 355, 500, 504, 506, 5007, 5009 సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. పవన్ కల్యాణ్ కుటుంబాన్ని ఇష్టం వచ్చినట్లుగా దూషించే పోసానిపై.. గతంలో జనసేన పార్టీ రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు వై. శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజమండ్రి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దూషణల విషయంలో పోసానిపై కేసు నమోదవడం ఇదేమదటి సారి కాదు. 2022లో జనసేన పార్టీ రాజమహేంద్రవరం నేత యందం ఇందిరా ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్థానిక రెండో జె.ఎఫ్.సి.ఎం కోర్టు ఆదేశాలతో పోసాని కృష్ణ మురళిపై ఐపీసీ 354, 355, 500, 504, 506, 507, 509 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం వైఎస్ఆర్‌సీపీ నేత, ప్రముఖ సినీ రచయిత పోసాని కృష్ణమురళి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిల్మ్ టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు ఛైర్మన్‌గా నియమించారు. ముఖ్యంగా పవన్ కల్యాణ్, మెగా ఫ్యామిలీలో అందర్నీ అసభ్యంగా దూషించిన మాటలు ఇప్పటికీ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. ఏపీ ప్రభుత్వం టిక్కెట్ల అంశంపై సంప్రదింపులు జరిపినప్పుడు ఆలీతో పాటు పోసానిని కూడా ఆహ్వానించింది. ఆ తర్వాత పదవి ప్రకటించారు. నారా లోకేష్ కూడా కోర్టులో పోసానిపై ప్రైవేటు కేసు వేశారు. కేసులు నమోదైనా.. పోసాని తనదైన లాంగ్వేజ్ తో పవన్ ను.. ఆయన కుటుంబాన్ని. విమర్శిస్తూనే ఉన్నారు.

## రేవంత్ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురు



**న్యూఢిల్లీ, అక్టోబరు 3**

ఓటుకు నోటు కేసులో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఓటుకు నోటు కేసు అవినీతి నిరోధక చట్టం పరిధిలోకి రాదని, ఏసీబీ పరిధిలోకి రాదంటూ రేవంత్ రెడ్డి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఇరు వర్గాల వాదనలు వినింది. ఈ కేసులో ప్రాథమిక సాక్ష్యాలు ఉన్నాయని, అన్నీ విషయాలు ట్రయల్ కోర్టుకు ఇచ్చామని తెలంగాణ ప్రభుత్వం తరపు లాయర్లు వాదించారు. ఈ కేసు ఏసీబీ పరిధిలోకి రాదని, కేసును కొట్టివేయాలని రేవంత్ రెడ్డి తరపు న్యాయవాదులు మిగతా 2 లో

## హైదరాబాద్‌కు చేరుకున్న కేంద్ర ఎన్నికల సంఘం

### వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో సమావేశం



**హైదరాబాద్, అక్టోబర్ 3**

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్నది. ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి సంబంధించిన బృందం మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్‌కు చేరుకున్నది. మూడు రోజుల పర్యటనలో భాగంగా తెలంగాణకు వచ్చిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్‌కుమార్ సారథ్యంలోని 17 మంది అధికారుల బృందం హోటల్ తాజ్‌కృష్ణాలో బస చేయనుంది.అక్కడే సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తుంది. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ప్రభుత్వ ప్రధాన మిగతా 2 లో



## దసరా నుంచి సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్

**హైదరాబాద్ , అక్టోబరు 3**

ప్రభుత్వ బడుల్లో అల్పాహార పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నారు. దసరా నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని (సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీం) ప్రారంభించాలని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కానీ ఇప్పుడు మరింత ముందుగానే ఈ స్కీమ్ ను అమలు చేయాలని భావిస్తోంది. శాసనసభ ఎన్నికల కోడ్ వచ్చే అవకాశాలు ఉండటంతో.. అంతకు ముందుగానే సీఎం మిగతా 2 లో

## శ్రీదేవిది నేచురల్ డెత్ కాదు యాక్సిడెంటల్ డెత్



**ముంబై, అక్టోబర్ 3**

అతిలోక సుందరి శ్రీదేవి ఈ లోకాన్ని విడిచి ఐదేళ్ళు అవుతోంది. బంధువుల వివాహ వేడుక కోసం దుబాయ్ వెళ్లిన ఆమె హోటల్ బాత్‌టబ్‌లో విగతజీవిగా కనిపించడం షాక్‌కు గురి చేసింది. తాజాగా శ్రీదేవి భర్త బోనీ కపూర్ శ్రీదేవి మరణం గురించి కొన్ని కీలక అంశాలు చెప్పారు.తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూ లో బోనీ కపూర్ మాట్లాడుతూ "శ్రీదేవిది నేచురల్ డెత్ కాదు. యాక్సిడెంటల్ డెత్. ఆమె మరణానంతరం దుబాయ్ పోలీసులు నన్ను 24 గంటల పాటు విచారించి, లై డిటెక్టర్ పరీక్షలు కూడా చేశారు. ఇండియన్ మీడియా నుంచి ఒత్తిడి ఎక్కువగా ఉన్న మిగతా 2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## ముగ్గురికి ఫిజిక్స్ లో నోబెల్

హుల్లియర్‌లకు ఈ అవార్డు ఇవ్వబడుతుంది. ఇంతకుముందు, కాటలిన్ కారికో, డ్రూ వీస్‌మాన్ వైద్య రంగంలో 2023 నోబెల్ బహుమతిని అందుకున్నారు. కొవిడ్19కి వ్యతిరేకంగా కొవిడా టీకా కోసం నిరంతరంగా కృషి చేసినందుకు గాను ఇద్దరు శాస్త్రవేత్తలకు ఈ అవార్డు లభించింది.మంగళవారం స్టాక్‌హోమ్‌లో రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సెక్రటరీ జనరల్ హన్స్ ఎల్‌గ్రెన్ ఈ బహుమతిని ప్రకటించారు. నోబెల్ బహుమతి 11 మిలియన్ స్వీడిష్ క్రోనార్ ($1 మిలియన్) నగదు బహుమతిని కలిగి ఉంటుంది. ఈ నోబెల్ అవార్డులను 1901 నుంచి ఇవ్వడం మొదలుపెట్టారు. స్వీడెన్కు చెందిన దిగ్గజ వ్యాపారవేత్త, అపర కుబేరుడు ఆల్ఫ్రెడ్ నోబెల్ వీటిని ఇచ్చేవారు. ఆయన మరణం తర్వాత కూడా ఈ అవార్డులను కొనసాగిస్తున్నారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ 1896 సంవత్సరంలో మరణించారు. వైద్యం, శాస్త్రం, సాహిత్యం, శాంతి, ఆర్థిక విభాగాల్లో నోబెల్ బహుమతిని ప్రకటిస్తారు. ఈసారి వైద్య రంగంతో ఈ ఈవెంట్ మొదలైంది. రానున్న రోజుల్లో ఇతర బహుమతులను ప్రకటిస్తారు బుధవారం కెమిస్ట్రీకి, గురువారం సాహిత్యానికి నోబెల్ బహుమతిని ప్రకటిస్తారని తెలిసిన విషయమే. అదే సమయంలో శుక్రవారం నోబెల్ శాంతి బహుమతిని, అక్టోబర్ 9న ఆర్థిక శాస్త్ర బహుమతిని ప్రకటించనున్నారు.

## రేవంత్ రెడ్డికి కోర్టులో చుక్కెదురు

వాదించారు. ఇరు వర్గాల వాదనల అనంతరం రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు సుప్రీంకోర్టు మంగళవారం తీర్పు వెలువరించింది. దీంతో ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి షాక్ తగిలినట్లు అయింది.గతంలో ఓటుకు నోటు కేసుకు సంబంధించి హైకోర్టును రేవంత్ ఆశ్రయించారు. అసలు ఈ కేసు ఏసీబీ పరిధిలోకి రాదంటూ పిటిషన్‌లో పేర్కొన్నారు.అయితే రేవంత్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును రేవంత్ రెడ్డి ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఇవాళ జస్టిస్ ఎస్వీఎన్ భట్టి, సంజీవ్ ఖన్నాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదోపవాదనలు అనంతరం పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో ఈ కేసులో రేవంత్ తదుపరి కార్యాచరణ ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లో ఓటుకు నోటు కేసు ఎంత పెద్ద సంచలనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. ఏకంగా అప్పటి ఏపీ సీఎంగా ఉన్న చంద్రబాబు ఈ కేసులో చిక్కుకోవడంతో తెలుగునాట కలకలం రేపింది. రేవంత్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్సీ స్టీఫెన్‌సన్‌తో చంద్రబాబు ఫోన్ కాల్ మాట్లాడిన ఆడియో ప్రకంపనలు సృష్టించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ గెలుపొందేందుకు స్టీఫెన్‌సన్‌కు డబ్బులు ఆఫర్ చేయగా.. ఆయన ఇంట్లో రేవంత్ రెడ్డి డబ్బుల బ్యాగ్‌తో అడ్డంగా ఏసీబీకి బుక్ అయ్యారు. ఈ కేసులో రేవంత్ రెడ్డి కొద్ది నెలల పాటు జైల్లో ఉండి, ఆ తర్వాత బెయిల్‌పై బయటకొచ్చారు. ఈ కేసులో చంద్రబాబును కూడా ముద్దాయిగా చేర్చాలని మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఎప్పటి నుంచో న్యాయపోరాటం చేస్తున్నారు. 2017లో ఓటుకు నోటు కేసుకు సంబంధించి సుప్రీంలో ఆళ్ల రామకృష్ణారెడ్డి రెండు పిటిషన్లు వేశారు. ఈ కేసులో చంద్రబాబును కూడా ముద్దుగా చేర్చాలని కోరుతూ ఒక పిటిషన్ వేయగా.. సీబీఐ దర్యాప్తుకు ఆదేశాలు ఇవ్వాలని మరో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లపై అక్టోబర్ 4న విచారణ జరగనుంది. ఐటెం నెంబర్ 42గా లిస్ట్ అవ్వగా.. జస్టిస్ సంజయ్ కుమార్, ఎంఎం సుందరేశ్ ధర్మాసనం దీనిపై విచారణ చేపట్టనుంది. తెలంగాణలో ఇప్పటికే ఎన్నికల వేడి మొదలవ్వగా..వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు రేవంత్ ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే గత ఎన్నికల్లో ఏపీలో టీడీపీ ఓటమి పాలవ్వగా.. ఈ సారి ఎలాగైనా గెలుపేందుకు చంద్రబాబు ఇప్పటినుంచే వ్యూహాలు రచిస్తున్నారు. ఇలాంటి తరుణంలో ఓటుకు నోటు కేసు మరోసారి తెరపైకి రావడం కీలకంగా మారింది.

## హైదరాబాద్‌కు చేరుకున్న కేంద్ర ఎన్నికల సంఘం

కార్యదర్శి, డీజీపీతో సమావేశమవుతుంది. కాగా, సీఈసీ బృందం రాకతో అతి త్వరలో ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్నట్టు స్పష్టమైంది. రాష్ట్రానికి విచ్చేసిన ఎన్నికల అధికారుల బృందంలో ఎలక్షన్ కమిషనర్ అనూప్‌చంద్ర పాండే, అరుణ్ గోయల్, సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీశ్‌కుమార్ వ్యాస్, డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు అజయ్ భాదూ, హిర్దేశ్‌కుమార్, ఆర్కే గుప్తా, మనోజ్‌కుమార్ సాహూ తదితరులు ఉన్నారు.సీఈసీ బృందంలోని అధికారులు ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు, సన్నద్ధతపై ఎన్నికల నిర్వహణ అధికారులు, సంస్థలతో సమీక్షిస్తారు. జిల్లా ఎన్నికల అధికారులు (డీఈఓలు), ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో సమావేశమవుతారు. ప్రభుత్వపరంగా అందిస్తున్న సహకారంపై చర్చించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతోనూ ఈ బృందం ప్రత్యేకంగా సమావేశమవుతుంది. పర్యటన చివరలో పత్రికా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించనుంది.

## దసరా నుంచి సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీమ్

బ్రేక్‌ఫాస్ట్ స్కీం ను అమలు చేయనుంది. ఈ నెల 4వ తేదీ నుంచే ప్రారంభించాలని మొదట అనుకున్నారు. అయితే మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెద్ద మొత్తంలో గౌరవ వేతనం, బిల్లులు పెండింగ్ లో ఉన్నందు వల్ల, ఆ చెల్లింపులు పూర్తి చేసిన తర్వాత ఈ నెల 6వ తేదీ నుంచి అల్పాహార పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయానికి వచ్చారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అల్పాహార పథకాన్ని ప్రారంభించే అవకాశం ఉందని విద్యా శాఖ అధికారులు చెబుతున్నారు. అదే రోజు ఆయా జిల్లాల్లో మంత్రులు ఈ పథకాన్ని ప్రారంభించేలా సన్నాహాలు మొదలు పెట్టారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఒకటి నుంచి పదో తరగతి తరగతుల విద్యార్థులకు ఉదయం సమయంలో అల్పాహారం అందించనున్నారు. ఈ పథకాన్ని అక్టోబర్ 24వ తేదీన లాంఛనంగా ప్రారంభించాలని మొదట ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. ఈ పథకం అమలు చేయడానికి గానూ ఒక విద్యా సంవత్సరానికి దాదాపు రూ. 400 కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు అంచనా వేశారు. అల్పాహార పథకాన్ని ముందస్తుగా ప్రారంభించాలని నిర్ణయించిన నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి..విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 13వ తేదీ నుంచి దసరా సెలవులు ఉన్నందు వల్ల 6వ తేదీ నుంచి 12వ తేదీ వరకు 6 రోజుల పాటు జిల్లాకు ఒక పాఠశాలలో అమలు చేయాలని అధికారులకు నిర్దేశించారు.అల్పాహార పథకాన్ని అమలు చేయడానికి మన ఊరు మన బడి కార్యక్రమం కింద పనులు పూర్తి అయిన పాఠశాలలను ఎంపిక చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకాన్ని సమర్థంగా అమలు చేయగల ప్రధాన ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలలనే మొదటగా ఎంచుకోవాలని సూచించారు. జీహెచ్ఎంసీ, సంగారెడ్డి జిల్లాలో పలు చోట్ల మధ్యాహ్న భోజన పథకం అక్షయపాత్ర సంస్థ ద్వారా అమలు అవుతోంది. అక్కడ ఆ సంస్థకే అల్పాహారం అందించే బాధ్యత ఇవ్వనున్నారు. దసరా సెలవుల అనంతరం ఈ నెల 26వ తేదీన మళ్లీ బడులు మొదలు కానున్నాయి. అప్పటి నుంచి అన్ని పాఠశాలల్లో అమలు చేస్తారా.. లేదా అన్న విషయంపై స్పష్టత రావాల్సి ఉంది.అల్పాహారంలో ఏయే పదార్థాలు అందించాలి అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. విద్యా శాఖ అధికారులతో జరిగిన సమావేశంలో.. మెనూ విషయంపై అడగ్గా..మెనూ గురించి తర్వాత చెబుతామంటూ ఉన్నతాధికారులు సమాధానం ఇచ్చినట్లు సమాచారం. ముఖ్యమంత్రి ఆమోదం తర్వాతే మెనూపై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయని విద్యా శాఖ అధికారులు పేర్కొన్నారు.

## శ్రీదేవిది నేచురల్ డెత్ కాదు

కారణంగానే నన్ను అన్ని విధాలుగా విచారణ చేస్తున్నట్లు చెప్పారు. పూర్తి విచారణ చేసిన అనంతరం ఆమెది యాక్సిడెంట్ డెత్ అని నిర్ధారించారు" అని చెప్పారు బోనీ కపూర్ ఇదే సమయంలో శ్రీదేవి ఆరోగ్యం గురించి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు బోనీ. తెరపై అందంగా కనిపించడానికి ఆమె ఎప్పుడూ డైట్‌లో ఉండేవారట. ఉప్పు లేని ఆహారం తీసుకునేవారట. ఇది మంచిదికాదని వైద్యులు చెప్పినప్పటికీ ఆ సూచనలు వినేవారుకాదట. అంతేకాదు శ్రీదేవి బీపీ సమస్యతో ఇబ్బందిపడేవారట. శ్రీదేవికి బ్లాక్ అవుట్స్ (స్పృహ కోల్పోవడం, కళ్ళు తిరిగిపడిపోవడం) ఉండేవట. ఆమె బ్లాక్ అవుట్స్ బారిన పడిన పలు సందర్భాల్లో వున్నాయిని' చెప్పుకొచ్చారు బోనీకపూర్. 1996లో శ్రీదేవి బోనీ కపూర్ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు జాన్వీ కపూర్, ఖుషి కపూర్. శ్రీదేవి వారసత్వాన్ని కొనసాగిస్తూ జాన్వీ కపూర్ స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్నారు.

# బీఆర్ఎస్ దోచుకున్నదంతా కక్కిస్తా

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

✍ జయభేరి, నిజామాబాద్, అక్టోబర్ 3



తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. మంగళవారం నాడు తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో పర్యటించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన జనగర్జన సభలో మోదీ మాట్లాడుతూ..ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఆస్పత్రులు, రైల్వేలైన్లు నిర్మిస్తున్నాం. ఎన్టిపిసి తో రాష్ట్రంలో 4 వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి రానుంది. ఎన్టిపిసి పవర్ ప్లాంట్‌తో తెలంగాణలో ఎంతో మార్పు రానుంది. పెద్దపల్లి ఎన్టిపిసి పవర్ ప్లాంట్‌ను శరవేగంగా పూర్తిచేశాం. ఎన్టిపిసి ప్లాంట్ నుంచి తయారయ్యే విద్యుత్‌లో.. అధిక భాగం తెలంగాణకే కేటాయిస్తాం. ఎన్టిపిసి ప్లాంట్ శంకుస్థాపన చేసింది నేనే..ప్రారంభించింది నేనే. మా గ్యారంటీలకు ఇదే నిదర్శనమని మోదీ వ్యాఖ్యానించారు.

**ఇది మా వర్క్ కల్చర్**

తెలంగాణకు అండగా ఉంటాం. ఇక్కడి ప్రజల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను బీజేపీ ప్రభుత్వం చేపట్టిందన్నారు. బీజేపీ ప్రభుత్వం శంకుస్థాపనలే కాదు..ఆ పనులను కూడా సకాలంలో పూర్తి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. తెలంగాణ ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు మేము కృషి చేస్తున్నాం. త్వరలో భారతీయ రైల్వే 100 శాతం ఎలక్ట్రిఫికేషన్ అవుతుంది. ఇది మా వర్క్ కల్చర్ అని చెప్పారు. బీబీ నగర్‌లో నిర్మిస్తున్న ఎయిమ్స్ భవనం పనులు చాలా తొందరగా పూర్తవుతున్నాయని..ప్రజలంతా మేము చేసిన పనులను చూస్తున్నారని మోదీ పేర్కొన్నారు.

**పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం**

నేడు తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.8 వేల కోట్ల విలువైన పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తెలంగాణలో 20 క్రిటికల్ కేర్ బ్లాకులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్‌ను మోదీ జాతికి అంకితం చేశారు. మనోహరాబాద్ సిద్దిపేట రైల్వేలైన్, సిద్దిపేట సికింద్రాబాద్ రైలును ప్రధాని మోదీ ప్రారంభించారు.

**ఎన్డీఏలో చేరతానని సీఎం కేసీఆర్ వెంటపడ్డారు..**

కానీ ఆ ప్రతిపాదనను తాను ఒప్పుకోలేదని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఎన్నికల తర్వాత కేసీఆర్ ఢిల్లీ వచ్చి కలిశారు. తెలంగాణ పాలన పగ్గాలు మంత్రి కేటీఆర్‌కు ఇస్తానని కేసీఆర్ చెప్పారు. కేటీఆర్‌ను ఆశీర్వదించాలని కేసీఆర్ కోరారు. ఇది రాజరికం కాదు.. ప్రజాస్వామ్యమని కేసీఆర్‌తో చెప్పా. మీరేమైనా రాజులా అని నేను ప్రశ్నించా. ప్రజలు ఆశీర్వదిస్తేనే పాలకులు అవుతారని చెప్పా. బీఆర్ఎస్తో పొత్తు పెట్టుకోబోమని కేసీఆర్‌కు తేల్చి చెప్పా. నాటి నుంచి నా కళ్లలోకి చూడ్డానికి కూడా సీఎం కేసీఆర్ భయపడుతున్నాడు" అని మోదీ హెచ్చరించారు..

**అవసరం తీరాక కేసీఆర్ ప్రవర్తన మారింది..**

కేసీఆర్ గతంలో హైదరాబాద్ ఎన్నికలపుడు నాతో అప్యాయంగా ఉన్నాడు. ఆర్భాటంగా స్వాగతం పలికాడని ప్రధాని మోదీ అన్నారు. "ఇప్పుడేమైంది? మా అవసరం తీరాక ఆయన ప్రవర్తన మారిపోయింది. మా కార్యకర్తలను ఎన్ని రకాలుగా వేధించినా భయపడేది లేదు. తెలంగాణను ఓ కుటుంబం దోచుకుంటోంది. ఎంతోమంది బలిదానాలతోనే తెలంగాణ సాకారమైంది. తెలంగాణ వచ్చాక ఒక కుటుంబమే బాగుపడింది. కేసీఆర్ పాలనలో అవినీతి పెరిగింది. కేసీఆర్, ఆయన కుమారుడు...ఆయన కుమార్తె, అల్లుడు మాత్రమే ధనికులయ్యారు. కేంద్రం ఇచ్చిన నిధులనూ బీఆర్ఎస్ దొచుకుంటోంది. కుటుంబ పాలనకు ప్రజలు మరో అవకాశం ఇవ్వొద్దు. కేసీఆర్ కుటుంబ సభ్యులంతా దోపిడీ చేస్తున్నారు. ఉద్యోగాల్లో అసలైన యువతకు అవకాశం రావడం లేదు. నమ్మకం ఉంచి టి.బీజేపీకి అవకాశం ఇవ్వండి. బీఆర్ఎస్ దోచుకున్నదంతా కక్కిస్తా" అని మోదీ పేర్కొన్నారు.

**వాళ్లిద్దరూ తెరచాటు ఒప్పందాలు చేసుకున్నారు**

తెలంగాణ ప్రజల్లో చాలా టాలెంట్ ఉంది. కరోనాకు మందు కనిపెట్టారని మోదీ చెప్పారు. "నిజాం నవాబులు హైదరాబాద్‌ను వదలకపోతే ఒకే ఒక్క గుజరాతీ బిడ్డ వల్లబాభాయ్ పటేల్ వారిని తరిమేశారు. ఈ రాష్ట్రంలో కుటుంబ పాలన అవసరం లేదు. వేలాది మంది బలిదానం చేసి సాధించిన రాష్ట్రాన్ని ఒకే కుటుంబం కబ్జా చేసింది. ఇక్కడి ప్రజల కలలను తుంచేశారు. కాంగ్రెస్ వారితో కూడా అప్రమత్తంగా ఉండాలి. కాంగ్రెస్ ఒకసారి అధికారంలోకి వచ్చిన రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రాదు. బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌తో సంబంధం ఉంది. వాళ్లిద్దరు తెరచాటు ఒప్పందాలు చేసుకున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్, బీఆర్ఎస్(Congress, BRS)కు ఇలాగే చీకటి ఒప్పందాలు జరిగాయి. ఎన్టీపీసీ విద్యుత్ ఉత్పత్తిని తెలంగాణకే వినియోగిస్తున్నారు. రైల్వే, ఆరోగ్య పథకాలు తెలంగాణ ప్రజలకు అంకితం చేశాం. నిజామాబాద్ మహిళలు, రైతులకు ధన్యవాదాలు. మీరు ఇచ్చిన అపురూప స్వాగతంతో ధన్యుడిని. ఈ ఎన్నికల్లో నారీ శక్తి చూపించాలి. మీ ఓట్ల బలంతో వాళ్లు బలవంతులు అయ్యారు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**మందిరాలపై ప్రభుత్వ పెత్తనం**

మందిరాలపై ప్రభుత్వ పెత్తనం సాగుతోందని ప్రధాని మోదీ అన్నారు. "మందిరాల స్థలాలు కబ్జా చేస్తున్నారు.. ఆస్తులు లాక్కుంటున్నారు. కానీ, మైనార్టీ ప్రార్థన మందిరాలపై ఇలాంటి చర్యలు తీసుకోగలరా..? హిందు మందిరాలను నడిపించే హక్కు హిందువులకే ఇవ్వగలరా..? పేదల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం. పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే దేశ ప్రగతిని ఎవరూ ఆపలేరు. ఇదే నా లక్ష్యం. తెలంగాణలో మరో ఐదేళ్లు దోపిడీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ప్రజలను మోసం చేస్తున్నారు. మా వాళ్లను గెలిపించండి..మీ పాదాల దగ్గర ఉంచుతా. బీజేపీ అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ పాపాలను ఒక్కొక్కటి బయటకు తీస్తాం" అని హెచ్చరించారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తాను

## అవినీతి మంత్రి మల్లారెడ్డి ని మేడ్చల్ నుంచి తరిమికొట్టాలి : నక్క ప్రభాకర్ గౌడ్

✍ జయభేరి, మేడ్చల్, అక్టోబర్ 3:




మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒబిసి డిక్లరేషన్ కమిటీ చైర్మన్ తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హారివర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఉద్దెమర్రి నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీసరి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడిగా నియమితులైన జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడిగా నియమితులైన వేముల మహేష్ గౌడ్ లను ముఖ్య అతిథులు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో మరో 60 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ఆశ వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు గ్రహించారని, ఇక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడబోతుందని ప్రజలు బలంగా నమ్ముతున్నారని అందుకు అనుగుణంగా నాయకులు, కార్యకర్తలు ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు,ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు రవి ముదిరాజ్, తుమకుంట, శామీర్ పేట, మేడ్చల్,మూడు చింతలపల్లి, గుండ్ల పోచంపల్లి, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి,వైయస్ గౌడ్, గోమారం రమణారెడ్డి, బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, సాయిపేట శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, తలారి సాయిబాబు , వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి ,ఏ బ్లాక్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# వికలాంగులకు న్యాయం చేసేది ఎవరు?

**దేవుడు వరమిస్తే పూజారి అడ్డుకున్నట్లుగా ఉన్నది మున్సిపల్ కమిషనర్ తీరు**

**80శాతం వికలాంగులకు పెన్షన్ ఇవ్వకూడదా?**

**ప్రభుత్వ అధికార విధులు నిర్వహిస్తూ తన అహంకారాన్నికి కేరాఫ్ అడ్రస్ గా జైత్రం నాయక్ నిలిచాడు.**

**పెన్షన్ మీదే ఆధారపడి జీవిస్తున్న వికలాంగులకు పెన్షన్ కట్ చేయడం వల్ల కమీషనర్ కొచ్చిన లాభమేమిటి?**


B.N. RAM MOHAN, MSW; PGDHR
Social Development Consultant
BNR TRUST
FOUNDER & CHAIRMAN

Medchal - Malkajgiri District - 500078.
Telangana State, India

To,
The Commissioner,
Thumkunta Municipality,
Government of Telangana,
Medchal - Malkajgiri District,

Date:- 29/09/2023

Respected Sir,

Subject :- Requesting to release pension to Divayang Nanigalla Srinivas S/o Swami Community :- Schudelued Caste, Sub-Caste:- MADIGA, Sex:- Male, Aged about :- 50 years R/o H.No:- 6-11, Devar Yamjal, Thumkunta Municipality, Medchal - Malkajgiri District - Works as a Sweeper in Thumkunta Municiplaity - Requested for necessary instructions under Economic Rehabilitation Support

Reference :- According to G O Ms.No.17, Dated :- 01/10/2020, O/o Department for women, Children, Disabled and Senior Citizens (Schemes-II) issued by Smt.D.Divya ... Special Secretary to Government of Telangana.

%%%%%%%%%%

... Mohan a proffessional social development consultant would like to bring a few lines to your kind notice on the behalf of Divayang Nanigalla Srinivas who is

30/09/2023
INWARD

✍ జయభేరి, తూముకుంట, అక్టోబర్3 :

తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో గల దేవర యాంజాల్ లో నానిగల శ్రీనివాస్ అనే వ్యక్తి పుట్టుకతోనే వికలాంగుడు. అతనికి ఎవరు చూసేవారు లేక ఇబ్బందులు పడుతూ అద్దెకి ఉంటూ ఎంతో దుర్భర జీవితాన్ని కొనసాగిస్తూ కూడా... తూముకుంట మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుడిగా సేవలు చేస్తున్నాడు. అలాంటి వ్యక్తికి 80% అంగవైకల్యం కలిగిన నానిగళ్ళ శ్రీనివాస్ కు తుముకుంట మునిసిపాలిటీ కమిషనర్ జైత్రంనాయక్ నాని గళ్ళ శ్రీనివాస్ పెన్షన్ తీసుకోనికి అర్హుడు కాదు అని... గత ఆరు నెలలుగా పెన్షన్ ఇవ్వకుండా నిలిపివేశాడు. ఎందుకోసం పెన్షన్ నిలిపివేశారు అని ప్రశ్నించినందుకు. కమిషనర్ చెప్పే సమాధానం GO Ms No 17 తేది 1.10.2020 సర్వే నిర్వహించారు. సర్వేలో రెండు లక్షలు సంవత్సరా అదాయం దాటిన వారికి పెన్షన్ ఇవ్వకూడదు అని వచ్చింది. కాబట్టి శ్రీనివాస్ కు పెన్షన్ ఇవ్వట్లేదు అని సమాధానం చెబుతున్నాడు. కానీ ఇక్కడ అధికారులకు ఒక విషయం మరచిపోయారు ఏమిటంటే శ్రీనివాస్ కు సంవత్సరానికి రూ. 2 లక్షలు సంపాదించే స్తోమత లేని వ్యక్తి సంవత్సరానికి రెండు లక్షల ఆదాయం ఎప్పుడు దాటాడు. పెన్షన్ నిలిపి వేయడం సమంజసం కాదు. ఇప్పటికైనా అతని పెన్షన్ అతనికి అందేలా చూడాలని ఉన్నతాధికారులు అలాగే జైత్రంనాయక్ పై కూడా తగు చర్యలు తీసుకొని. మరొకసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులదేననీ నానిగల శ్రీనివాస్ ఎలాగైనా నాకు న్యాయం చేయలరని అధికారులను వేడుకుంటున్నాడు.

# పీర్జాగూడ అభివృద్ధి లక్ష్యం గా కార్యక్రమాలు

✍ జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక & ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పీర్జాగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలు. పీర్జాగూడ మున్సిపల్ కార్యాలయం యందు కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ, తెలంగాణ క్రీడా ప్రాంగణాల కోరకు క్రికెట్ కిట్, బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తారు. 24వ డివిజన్ ఓం విహార్ కాలనీ యందు సి.సి రోడ్డు శంకుస్థాపన, 14వ వార్డ్ వివేకానంద కాలనీ లో సుమారు రూ.8 లక్షల అంచనా వ్యయంతో కమ్యూనిటీ హాల్, 25వ వార్డ్ మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల యందు సుమారు రూ.15.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన మరుగుదొడ్లు, 14వ వార్డ్ వినాయక్ నగర్ యందు సుమారు రూ.8 లక్షల అంచనా వ్యయంతో బస్తీ దవాఖాన, వినాయక్ నగర్ యందు సుమారు రూ.10.40 లక్షల అంచనా వ్యయంతో పార్క్, ఓపెన్ జిమ్ ప్రారంభం. 15వ వార్డ్ శ్రీనివాస్ నగర్ యందు (పోస్ట్ ఆఫీస్ దగ్గర) సుమారు రూ.10.00 లక్షల అంచనా వ్యయంతో SC కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు శంకుస్థాపన. శ్రీనివాస్ నగర్ కాలనీ యందు కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం. 2వ వార్డ్ సుదర్శన్ నగర్ కాలనీ యందు సుమారు రూ.12 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు, కాకతీయ నగర్ కాలనీ యందు సుమారు రూ.18 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన. 5వ వార్డ్ రాఘవేంద్ర నగర్ కాలనీ పార్క్ యందు సుమారు రూ.18 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు, రాఘవేంద్ర నగర్ కాలనీ యందు సుమారు రూ.10 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు ప్రారంభం. భూ లక్ష్మి నగర్ కాలనీ యందు సుమారు రూ.23 లక్షల అంచనా వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు, BPM గ్రీన్ ల్యాండ్స్ కాలనీ సిసి రోడ్డు పనులు, 17వ వార్డ్ వినాయక్ నగర్ యందు సుమారు రూ.19.90 లక్షల అంచనా వ్యయంతో పార్క్ అభివృద్ధి పనులు, వినాయక్ నగర్ యందు సిసి రోడ్డు నిర్మాణ పనులు, 19వ వార్డ్ రామకృష్ణ నగర్ కాలనీ కనకదుర్గ దేవాలయం వద్ద సుమారు రూ.15.00 లక్షల అంచనా వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు, 7వ వార్డ్ గాయత్రి నగర్ యందు సుమారు రూ.18 లక్షల అంచనా వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు, పులిచేరు కుంట యందు సుమారు రూ.15 లక్షల అంచనా వ్యయంతో చెరువు బండ్ అభివృద్ధి పనులు శంకుస్థాపన. MRO కార్యాలయం, బాలాజీ టౌన్ షిప్ యందు సుమారు రూ.42 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన బీటి రోడ్డు ప్రారంభం. 19వ వార్డ్ తాజమహల్ కాలనీ యందు సుమారు రూ.25.00 లక్షల అంచనా వ్యయంతో పార్క్ కాంపౌండ్ వాల్ నిర్మాణం పనుల శంకుస్థాపన. 20వ వార్డ్ చెన్నారెడ్డి ఎంక్లేవ్ యందు సుమారు రూ.34.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన రోడ్డు పనులు, శివ సాయి నగర్ నందు సుమారు రూ.7.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు పనులు, చెన్నారెడ్డి పార్క్ నందు సుమారు రూ.15.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు పనులు, 21వ వార్డ్ మల్లికార్జున నగర్ కమాన్ వద్ద సుమారు రూ.50.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన రోడ్డు విస్తరణ పనులు, 13వ వార్డ్ P&T కాలనీ యందు సుమారు రూ.73.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన బీటి రోడ్డు పనులు, P&T కాలనీ యందు సుమారు రూ.12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ పనులు, P&T కాలనీ ఎల్లమ్మ దేవాలయం యందు సుమారు రూ.21 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ ప్రారంభం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇస్లావత్ నమ్మ, కార్పొరేటర్లు, కొ ఆప్షన్ సభ్యులు, DEE శ్రీనివాస్, ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి, HMWS మేనేజర్ రమ్య, టౌన్ ప్లానింగ్ ACP శ్రీనివాస్, విద్యుత్ ADE శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జ్యోతి రెడ్డి, మున్సిపల్, రెవిన్యూ తదితరులు పాల్గొన్నారు.





# ఈషా సింగ్ యువతకు ఆదర్శం

**జయభేరి, మేడ్చల్ :**
ఈషా సింగ్ యువతకు ఆదర్శం అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన బిబిఏ ప్రథమ సంవత్సర విద్యార్థిని ఇషా సింగ్ 19వ ఏషియన్ గేమ్స్ లో పాల్గొని, షూటింగులో ఒక బంగారు పతకం, మూడు వెండి పథకాలను సాధించి, నగరానికి తిరిగి వచ్చిన సందర్భంగా యూనివర్సిటీలో సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఒక మహిళ షూటింగ్లో పథకాలను సాధించడం దేశంలో ప్రథమం అన్నారు. యూనివర్సిటీ కి చెందిన విద్యార్థిని ఈ ఘనతను సాధించడం యూనివర్సిటీ తో పాటు దేశానికి గర్వకారణమని అన్నారు. ఆసక్తి ఉన్న రంగంపై దృష్టి సారించి, కష్టపడితే తప్పకుండా విజయం వరిస్తుంది అనడానికి ఈషా సింగ్ జీవితమే ఆదర్శం అన్నారు. అరుదైన రంగంలో ఆసక్తి చూపిన ఇషా సింగ్ ను ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఈశాన్





ఆదర్శంగా తీసుకోవాలని, తమలో ఉన్న ప్రత్యేక సామర్థ్యాన్ని వెలికితీస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. మంత్రి మల్లారెడ్డి తమ వంతు ప్రోత్సాహకంగా 10 లక్షల రూపాయలు చెక్ రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్, మల్లారెడ్డి యూనివర్సిటీ యాజమాన్య కమిటీ సభ్యులు చామకూర మహేందర్ రెడ్డి, శాలిని రెడ్డి, డాక్టర్ ప్రీతి రెడ్డి, వైస్ ఛాన్స్ లర్ వి ఎస్ కే రెడ్డి, వేల మంది విద్యార్థులు పాల్గొంటారు. అంతకుముందు శంషాబాద్ ఎయిర్పోర్టులో అడుగుపెట్టిన ఇషా సింగ్ కు మంత్రి మల్లారెడ్డి తో పాటు యాజమాన్య కమిటీ సభ్యులు శాలిని రెడ్డి, డాక్టర్ ప్రీతి రెడ్డి, యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఓపెన్ టాప్ జీప్ లో ఇషా సింగ్ తో మంత్రి మల్లారెడ్డి విమానాశ్రయం నుంచి కొద్ది దూరం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.



# ప్రజలందరూ ఆయుఆరోగ్యాలతో ఉండాలి

**జయభేరి, మేడ్చల్ :**
మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలో గల పలు వినాయక మండపాల వద్ద పూజా, నిమర్జన కార్యక్రమాల్లో మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్ చార్జ్ చామకూర మహేందర్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మా రెడ్డి తో కలిసి పాల్గొన్న మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ కౌడె మహేష్ కురుమ. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడె మహేష్ కురుమ మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రతిష్ఠించిన వినాయక నిమర్జన కార్యక్రమం, పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి మేడ్చల్ మున్సిపల్ ప్రజలందరూ ఆయుఆరోగ్యాలతో ఉండాలని వేడుకున్నానని కౌన్సిలర్ కౌడె మహేష్ కురుమ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ రామన్న మణికంఠ గౌడ్, కౌడె మహేష్ కురుమ, మర్రి శ్రీనివాస్ రెడ్డి, జంగా హరికృష్ణ యాదవ్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు ఆరె గీత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నారెడ్డి శ్రీధర్ రెడ్డి, రామన్న, సంతోష్ గౌడ్, లవంగు శైలేందర్ వంజరి, పాషా, రఫీక్, అంజద్, మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ యువనాయకులు మోనార్క్, నాగార్జున రెడ్డి, మంగలి రఘు, మణికంఠ గౌడ్, మనోజ్, నాని, మాధవ్, నవీన్, ధృవరాజ్, రాజు, మహేష్, మనోహర్, మనీష్, రాఘవ, ప్రమోద్, నిఖిల్, మణికంఠ, ప్రశాంత్, నాగరాజు, పవన్, శివ మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు బిఎల్ఆర్ భరోసా

**జయభేరి, ఉప్పల్ :**
చిలకనగర్ డివిజన్లోని సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి సమావేశం. చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి తో సమావేశం అయ్యారు. అసోసియేషన్ సభ్యులు సమావేశంలో బండారి లక్ష్మారెడ్డి తో మాట్లాడుతూ... కాలనీలోని పలు సమస్యలు వారి దృష్టికి తేవడం జరిగింది.
1) కాలనీలో కమ్యూనిటీ హాల్ కొరకు స్థల సేకరణ గురించి,
2) కాలనీ నుండి హై టెన్షన్ వైర్లు తొలగించాలని.
3) కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.



సమావేశంలో అసోసియేషన్ సభ్యులతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... తనకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించిందని కాలనీ అసోసియేషన్ సభ్యులందరూ టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి వారిని బలపరచాలని కోరుతూ, కాలనీ కమ్యూనిటీ హాల్ గురించి తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని, హై టెన్షన్ వైర్లను కూడా ఖచ్చితంగా కాలనీ పైనుండి తొలగించే ఏర్పాటు చేస్తానని అదేవిధంగా కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు వెంటనే చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు గుప్త, అసోసియేషన్ సభ్యులు కమలాకర్, మల్లారెడ్డి తదితరులు మాట్లాడుతూ... తమ కాలనీ గతంలో కూడా బిఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు ఇచ్చిందని, ఈసారి కూడా బండారి లక్ష్మారెడ్డి కి సంపూర్ణ మద్దతు ప్రకటించి కాలనీలోని ఉన్న సమస్యలన్నిటిని కూడా లక్ష్మారెడ్డి ద్వారా తీర్చుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటేశ్వర్లు గుప్తా, GS అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులు కమలాకర్ రావు, సీతారామ చారి, నరసింహ చారి, సంజీవరెడ్డి, మల్లారెడ్డి, రామ్ రెడ్డి, బాలిరెడ్డి, సంతోష్ కుమార్, బుచ్చిరెడ్డి, పెద్ద ఎత్తున కాలనీ అసోసియేషన్ సభ్యులు, పెద్ద ఎత్తున మహిళలు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, ఆకుల మహేందర్, బాణాల నారాయణరెడ్డి, రామచందర్, MD షఫీ, అల్లిబిల్లి మహేందర్, మాస శేఖర్, ఘోస్, బలు శ్యామ్ మొదలగువారు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి మంజూరు

**జయభేరి, ఉప్పల్ :**
రామంతపూర్ లో జరిగిన సంబరాల్లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ ఐటీ మంత్రి కేటీఆర్, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. జీవో రావడానికి కృషీ చేసిన ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన MBC మాజీ చైర్మెన్, BRS రాష్ట్ర కార్యదర్శి తాదూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొల్లురి అంజయ్య, గంధం నాగేశ్వర్ రావు తదితరులు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ ఐటీ మంత్రి కేటీఆర్ ఆశీర్వాదంతో ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారి లక్ష్మారెడ్డి పోటీలో ఉన్న విషయం నియోజకవర్గ ప్రజలకు కొత్తగా పరిచయం లేని విషయం. BLR గత రెండు మూడు రోజుల క్రితం HB కాలనీలో జరిగిన సర్వసభ్య సమావేశంలో చెప్పిన విధంగా వంద పడకల ఆసుపత్రిని నియోజకవర్గానికి తీసుకువచ్చే విధంగా అధిష్టానానికి చేరవేస్తానని విషయం మనందరికీ తెలుసు. చెప్పిన విధంగానే వంద పడకల ఆసుపత్రిని (GO. RT.No.583) 37 కోట్ల 50 లక్షల రూపాయలు



వ్యయంతో ఉప్పల్ నియోజకవర్గానికి తీసుకువచ్చిన బండారి లక్ష్మారెడ్డి. బిఎల్అర్ ట్రస్టు ద్వారా నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలందించిన బండారి లక్ష్మారెడ్డి కి ముఖ్యమంత్రి కేసీఆర్ తన సేవలకు మెచ్చి ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేయడం జరిగింది. ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన మొదటి రోజు నుండి నియోజకవర్గంలో కలియ తిరుగుతూ నిత్యం ప్రజా సమస్యలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. ఎమ్మెల్యే పదవి రాకముందే అన్న ఈ యొక్క వంద పడకల ఆసుపత్రిని నియోజకవర్గానికి తీసుకురావడం జరిగింది. ఈ విధంగా గత కొద్ది రోజుల క్రితం ఉప్పల్ నియోజకవర్గం లో ఉన్నటువంటి కొన్ని కాలనీలకు సంబంధించి రైల్వే జెన్ ఓపెన్ జోన్లుగా ఉన్నటువంటి నివాస ప్రాంతాలను రెసిడెన్షియల్ జోరుగా మార్పు చేస్తూ అన్న బిఎల్ఆర్ కృషితో రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకువచ్చిన విషయం మనందరికీ తెలుసు. రాబోయే ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా మనందరం గెలిపించుకున్నట్లయితే ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారని నియోజకవర్గంలోని ప్రజల భవిష్యత్తును మార్చే విధంగా అన్న కృషి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఉప్పల్ నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తూ జీవో జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ ఐటీ మంత్రి కేటీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు కి మరొకసారి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి

# గ్రామ అభివృదే లక్ష్యం సర్పంచుల సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి

**జయభేరి, అక్టోబర్ 3 :**
దశల వారిగా గ్రామంలోని సమస్యలను పరిష్కరించి జగ్గంగూడ గ్రామాన్ని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచుల సంఘం అధ్యక్షుడు జగ్గంగూడ సర్పం చ్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ నిధులు రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు మంగళవారం శంకుస్తాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గుడిపల్లి రమేశ్ ఇంటి నుంచి ర్యాకల సురేశ్ ప్లాట్ వరకు అలాగే నరేందర్ రెడ్డి ఇంటి నుంచి బాబురావు ఇంటి వరకు సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్సీ నిధులు కేటాయిండం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుద్ధి శ్రీనివాస్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రం

**కొవ్వూరు :**
దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటిని జల్లెడ పడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమానికి సీఎం వైయస్ జగన్ శ్రీకారం చుట్టారని రాష్ట్ర హోంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గం లోని కొవ్వూరు మండలం కాపవరం, తాళ్లపూడి మండలం రావూరుపాడు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ... ప్రివెన్టివ్ హెల్త్ కేర్‌లో నూతన అధ్యాయానికి సీఎం వైయస్ జగన్ శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలకి మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జగనన్న ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి వారికి ఉచితంగా వైద్యం అందించడంతో పాటు సలహాలు సూచనలు కూడా ఇవ్వడం జరు



గుతుందని వివరించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని జగన్ కోరుకుంటున్నారని, ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా మార్చాలన్నదే సీఎం జగన్ ధ్యేయమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో పాటు చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్ వైద్య నిపుణులు, ఇతర వ్యాధులకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆరేళ్ల బాలికపై జిమ్ ట్రైనర్ అత్యాచారం

**జయభేరి, మేడిపల్లి :**
కామాంధులు రెచ్చిపోతున్నారు. ఆడపిల్ల కనిపిస్తే చాలు మృగాళ్లుగా మారిపోతున్నారు. కామవాంఛతో కన్నుమిన్ను కానక... అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. చిన్నారులను సైతం వదలిపెట్టడంలేదు. వయస్సుతో సంబంధంలేకుండా.. లైంగికదాడి చేస్తున్నారు. అభం శుభం తెలియని పసిపాపల జీవితాలతో ఆడుకుంటున్నారు. తెలంగాణా మేడ్చల్ జిల్లా మేడిపల్లిలోనూ ఇలాంటి దారుణమే జరిగింది. మేడిపల్లి పరిధిలోని పీర్జాదిగూడ మల్లికార్జున్‌నగర్‌లో ఉంటున్న ఆరేళ్ల బాలికపై అత్యాచారయత్నం చేశారు జిమ్ ట్రైనర్ ఉపేందర్.మల్లికార్జున్‌నగర్‌లో కొత్తగా కడుతున్న ఇంటికి బాలిక తల్లిదండ్రులు వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. అయితే.. పనిమీద బయటకువెళ్లారు. ఇంటి దగ్గర బాలిక ఒక్కటే ఉంది. ఇంటి బయట ఆడుకుంటోంది. అదే కాలనీలోని ఓ జిమ్‌లో ట్రైనర్‌గా పనిచేస్తున్న ఉంపేదర్ బాలికను గమినించాడు.ఒంటరిగా ఉండటం చూసి.. ఎలాగైనా లోబరుచుకోవాలని ప్రయత్నించారు. చిన్నారిని మచ్చిక చేసుకునే ప్రయత్నం చేశాడు. చాక్లెట్లు కొనిస్తానని చెప్పి ఆశ పెట్టాడు. జిమ్‌లోకి తీసుకెళ్లాడు. చిన్నపిల్ల అని కూడా చూడకుండా... చిన్నారిపై లైంగిక దాడి చేశాడు. ఏం జరుగుతుందో కూడా అర్థం చేసుకోలేని వయస్సు ఆ చిన్నారిది. అయినా రెచ్చిపోయాడు కామాంధుడు ఉపేందర్. అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు.ఇంతలో ఇంటికి వచ్చిన బాలిక తల్లిదండ్రులు... ఇంట్లో బాలిక లేకపోవడంతో అంతా వెతికారు. ఎక్కడా లేకపోవడంతో కంగారు పడ్డారు. అనుమానం వచ్చి పక్కనే ఉన్న జిమ్‌లోకి వెళ్లారు. అక్కడ బాలిక ఏడుస్తూ ఉండటం గమనించారు. ఏం జరిగిందని ప్రశ్నించగా... బాలిక విషయం వారితో చెప్పింది. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రులు, స్థానికులు ఇచ్చిన సమాచారంతో.. జిమ్ ట్రైనర్ ఉపేందర్ పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నారు పోలీసులు. చిన్నారులను చిధిమేస్తున్న ఇలాంటి కామాంధులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఇలాంటి ఘటనలు పెరిగిపోతాయని... కఠిన శిక్షలు పడితేనే... మరో ఇలాంటి ఘాతుకాలకు తెగబడని అంటున్నారు. మీ కాలనిలో లేదా పని ప్రదేశాల వద్ద ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసువారికి సమాచారం (డయల్ 100) అందించాలని ఈ సందర్భంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సైదులు కోరుకోవడం జరుగుతుంది.

# ఎమ్మెల్యే అభ్యర్థి బిఎల్ఆర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలి

**జయభేరి, ఉప్పల్ :**
ఉప్పల్ నియోజకవర్గం రామంతపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి రాబోయే ఎన్నికల దృష్ట్యా పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి ముఖ్యమని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ నాయకుల, కార్యకర్తల సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి పాటుపడతానని తెలియజేశారు. ఉప్పల్ నియోజకవర్గంకు సంబంధించి జనాభా ప్రాతిపదికన అవసరమైన వంద పడకల ఆసుపత్రిని, మరో జూనియర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసే విధంగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లో ఉన్నానని అదేవిధంగా BLR ట్రస్టు ద్వారా నియోజకవర్గంలోనీ ఎన్నో పేద కుటుంబాలకు తన వంతు సహాయంగా ఆరోగ్యానికి, ఉన్నత చదువుకు, ఆడపిల్లల పెళ్లిళ్లకు, విదేశాల చదువుకు ఇలా ఎవరికి ఏ అవసరం ఉన్నా BLR ట్రస్టు ద్వారా చేస్తున్నామని, నియోజకవర్గ దళితులకు దళితబంధు, ముస్లీం సోదరులకు మైనారిటీ బంధు, బీసిలకు బీసీ బంధు ఇలా చెప్పుకుంటూపోతే





అనేకమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఉన్నాయనీ ప్రతి పథకం లబ్ధిదారులకు చేరవేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పథకాలను నియోజకవర్గ పేద కుటుంబాలకు ఇన్సూరెన్స్ కూడా తన సిబ్బందితో ప్రతి కాలనీలో సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని, ఎన్నికల సమయం దగ్గర పడిందని కార్యకర్తలందరూ ఏకమై పని చేయాలని కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం గంధం జ్యోత్స్న మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని పార్టీ శ్రేణులు అధ్యధిక మెజారిటీతో గెలిపించాడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపుకు కృషి చేస్తానని అన్నారు. డివిజన్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో బండారు లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎండీ ముస్తాక్ మరియు అనుబంధ సంస్థల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# అందాలొలికే గాజు బొమ్మ

నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'హాయ్ నాన్న'. శౌర్యువ్ దర్శకుడు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి నిర్మిస్తున్నారు. మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తున్నది. డిసెంబర్ 21న ప్రేక్షకుల ముందుకురానుంది. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంలో నడిచే కథాంశమిది. నాని కూతురు పాత్రలో బేబీ కియారా ఖన్నా నటిస్తున్నది. ఈ సినిమాలోని రెండో గీతం 'గాజు బొమ్మ' ఈ నెల 6న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మంగళవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. కథలోని ఆత్మను ఆవిష్కరిస్తూ తండ్రీకూతుళ్ల అనుబంధానికి దర్పణంలా ఈ పాట ఉంటుందని చిత్ర బృంద పేర్కొంది. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: సానుజాన్ వర్గీస్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, దర్శకత్వం: శౌర్యువ్.



# దళపతితో జోడీగా..

పంజాబీ సొగసరి మీనాక్షి చౌదరి ప్రస్తుతం తెలుగులో భారీ అవకాశాలతో సత్తా చాటుతున్నది. టాలీవుడ్‌లో రెండేళ్ల క్రితమే అరంగేట్రం చేసినప్పటికీ ఈ ఏడాది మాత్రం ఈ అమ్మడికి బాగా కలిసొచ్చింది. మహేష్‌బాబు సరసన 'గుంటూరు కారం'లో నాయికగా చోటు దక్కించుకొని ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుణ్‌తేజ్, విశ్వక్‌సేన్ చిత్రాల్లో కథానాయికగా ఖరారైంది. ఇదే జోరులో ఈ భామ తమిళంలో దళపతి విజయ్ సరసన నటించే బంపరాఫర్‌ను సొంతం చేసుకుంది. విజయ్ తాజా చిత్రం 'లియో' దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా అనంతరం వెంకట్‌ప్రభు దర్శకత్వంలో విజయ్ ఓ చిత్రాన్ని చేయబోతున్నారు. ఈ సినిమాలో మీనాక్షి చౌదరిని రెండో నాయికగా ఎంపిక చేశారు. ప్రధాన హీరోయిన్‌గా ప్రియాంక అరుళ్ మోహన్ నటించనుంది. ఈ చిత్రంలో విజయ్ డ్యూయల్ రోల్‌లో కనిపించనున్నారు. రెండో పాత్రకు జోడీగా మీనాక్షి చౌదరిని ఎంపిక చేసినట్లు తెలిసింది. త్వరలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.

# 'తలైవా 170'లో రానా

'జైలర్' చిత్రంతో అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్నారు అగ్ర హీరో రజనీకాంత్. ఆయన తదుపరి చిత్రానికి 'జై భీమ్' ఫేమ్ టీజే జ్ఞానవేల్ దర్శకత్వం వహించబోతున్న విషయం తెలిసిందే. రజనీకాంత్ నటిస్తున్న 170వ చిత్రమిది కావడం విశేషం. ఈ సినిమాలో తెలుగు యువ హీరోలు నాని లేదా శర్వానంద్ భాగం కాబోతున్నారని కొద్ది రోజుల క్రితం వార్తలొచ్చాయి. ఆ తర్వాత రానా పేరు కూడా వినిపించింది. తాజాగా ఈ సినిమాలో రానా నటించబోతున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఆయన రాకతో 'తలైవా 170' చిత్రం మరింత ఆసక్తికరంగా మారిందంటూ ట్వీట్ చేసింది. ఈ సినిమాలో బిగ్ బి అమితాబ్ బచ్చన్ కూడా నటించనున్నారు. దాదాపు 32 ఏళ్ల విరామం తర్వాత అమితాబ్ బచ్చన్, రజనీకాంత్ కలిసి నటిస్తుండటం విశేషం. ఈ సినిమాలో మంజూ వారియర్, రితికాసింగ్, దుషారా విజయన్ కథానాయికలుగా ఖరారయ్యారు. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్నది.



# మీరింత ఖాళీగా ఉన్నారా?

సమంత, చైతూ కలిసి ఉన్న రోజుల్లో ఒక కుక్కపిల్లను పెంచుకున్నారు. ఆ కుక్కపిల్ల పేరు హష్. ఈ జంట విడిపోయిన తర్వాత తను ప్రాణానికి ప్రాణంగా చూసుకునే హష్‌ని కూడా వెంటబెట్టుకొని తీసుకెళ్లిపోయింది సమంత. గత కొన్నేళ్లుగా సమంత ఇన్‌స్టా రీల్స్‌లో కూడా హష్ దర్శనమిస్తూనేవుంది. నిజానికి ఈ కుక్క సమంత, చైతూ దగ్గర తప్ప ఎక్కడా ఉండదని తెలిసింది. రీసెంట్‌గా ఓ అభిమాని కొత్తగా కొన్న బైక్‌ని నాగచైతన్య టెస్ట్ డ్రైవ్ చేస్తున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఈ వీడియోలో అనుకోకుండా హష్ దర్శనమిచ్చింది. దీంతో గాసిప్ రాయుళ్లకు పని దొరికినట్లయింది. 'ఏంటి?.. కుక్క చైతూ దగ్గరుంది.. మళ్లీ ఇద్దరు కలిశారా ఏంటి? అంటూ కామెంట్లు పెడుతున్నారంట. దీంతో సామ్‌కి చిర్రెత్తుకొచ్చి 'మీరు ఇంత ఖాళీగా ఉన్నారని నాకు తెలియదు. కనీసం ఏదైనా బుక్ అయినా చదువుకోపోయారా?.. జ్ఞానం వస్తుంది.' అంటూ సున్నితంగా మందలించారు సమంత.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com